

ముగిసిన పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ప్రకాశం మున్సిపల్ పాఠశాలలో నిర్వహిస్తున్న మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికార పక్షోత్స శనివారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ కపిలేశ్వరపురం ప్రాజెక్ట్ సిడిపిఒ గజలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యవంతులుగా జీవించాలని అన్నారు. మంచి ఆరోగ్యం పోషకాహారంలోనే ఉంటుందన్నారు. తక్కువ ఖర్చు తో ఎక్కువ పోషకపోషక విలువలున్న పౌష్టి కాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు వి.సింహా చలం, సునీత, శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు దేవకీదేవి, సత్యకుమారి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న సిడిపిఒ తదితరులు

కోటిపల్లి బస్టాండ్‌లో వసతుల లేమి

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- కూర్చునేందుకు బెంచీలు లేని వైనం
- మంచినీరు, ఫ్యాన్లు సౌకర్యాలు నిల్

ప్రజాశక్తి-రామచంద్రపురం

కోటిపల్లి బస్టాండ్‌లో ప్రయాణికులకు కనీస వసతులు కరువవుతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయరు. కె.గంగవరం మండలంలోని కోటిపల్లి గ్రామంలో గల బస్టాండ్ ప్రజలకు, ప్రయాణికులకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా ఉంది. ఇక్కడ గల సోమేశ్వరాలయానికి, అమలాపురం పరిసర ప్రాంతాలకు వెళ్లేందుకు జిల్లా నలుమూలల నుంచి కోటిపల్లి రేవుకు ప్రయాణికులు నిత్యం వందల సంఖ్యలో వస్తుంటారు. అయితే ఇక్కడ ఆర్‌టిసి బస్టాండ్ పుష్కరాల్లో నిర్మించినప్పటికీ దానికి కనీసం లైట్లు, ఫ్యాన్లు, కుర్చునేందుకు బల్లలు, మంచినీరు సౌకర్యం కల్పించలేదు. దీనితో నిర్మించిన బస్టాండ్ నిరుపయోగంగా తయారైంది. అంతకుముందు గ్రామపంచాయతీ ప్రయాణికుల సౌకర్యార్థం 40 ఏళ్ల క్రితం నిర్మించిన బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోగా అది కాస్త ఆక్రమణలకు గురైంది. దీంతో పాతది పని చేయదు. కొత్తది పనికిరాదు. అన్న చందంగా పరిస్థితి తయారయింది. వర్షం వచ్చిన ఎండాకాలంలోనూ ప్రయాణికులు చెట్ల చాటున నిలుచుని ప్రయాణాలు కొనసాగించవలసి వస్తోంది. ఆర్‌టిసి అధికారులు ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోటిపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



కోటిపల్లిలో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్



బస్టాండ్ లోపల ఇలా..

కనీస సౌకర్యాలు కల్పించాలి



కోటిపల్లి బస్టాండ్ లో కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు పలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఇక్కడ పేరుకే బస్టాండ్ ఏర్పాటు చేశారు. కానీ ఈ బస్టాండ్‌లో విద్యుత్ సౌకర్యం లేదు. బస్టాండ్‌లో కూర్చునేందుకు బల్లలు, కనీస సౌకర్యాలు ఫ్యాన్లు మంచినీరు కూడా లేవు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ బస్టాండ్‌ను ఆధునికీకరించి వసతులు కల్పించాలని ఆర్‌టిసి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

- కె.సుబ్రహ్మణ్యం, కోటిపల్లి

డిపో కాకినాడ పరిధిలో ఉంది : డిపో మేనేజర్

కోటిపల్లి బస్టాండ్ లో కనీస వసతులు లేవని రామచంద్రపురం డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా ఆ బస్టాండ్ తమ పరిధిలో లేదని కాకినాడ డిపో పరిధిలో ఉందని వారే అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

రాత్రి సమయంలో భయపడుతున్న ప్రయాణికులు



కోటిపల్లి బస్టాండ్ లో రాత్రి సమయంలో ప్రయాణికులు నిలుచుండాలంటే భయపడవలసిన పరిస్థితి. ఇక్కడ బస్టాండ్ ఉన్నా లైట్లు లేకపోవడంతో చీకట్లో నిలబడాల్సి వస్తోంది. ఆర్‌టిసి అధికారులు ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించాలి. కనీసం బస్టాండ్ బోర్డు కూడా లేకపోవడం శోచనీయం. వేసవిని దృష్టిలో పెట్టుకుని మంచినీటి సౌకర్యం, విద్యుత్తు లైట్లు, ఫ్యాన్లు కుర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేయాలని ఆర్‌టిసి అధికారులను కోరుతున్నాను.

-వై.నాగేశ్వరరావు ప్రయాణికుడు

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

ప్రజాశక్తి-కొత్తపేట

విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కొత్తపేట శతాబ్ది డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కట్టా నాగమోహన్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం బ్లాక్ లెవెల్ ఈవెంట్ 2023 -24 కళాశాల వారి ఆధ్వర్యంలో శనివారం కళాశాల్లో ఆటల పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ నాగమోహన్ రిబ్బన్ కట్ చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. బాలికల విభాగంలో కబడ్డీ, పరుగు పందెం, టెన్నీ కాయిట్ పోటీలు నిర్వహించారు. అలాగే బాలుర విభాగంలో వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపల్ నాగ మోహన్, ఎఒ రెడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్స్ కె.ఫణీంద్ర, పిఇటి బి.మణికంఠ సీనియర్ అధ్యాపకులు జె.శ్రీనివాస్, జి.గోపాల కృష్ణ, ఎన్.దొరబాబు, వివిఎస్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కాట్రేనికోన కాకినాడ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ డి.కిషోర్ ఆదేశాల మేరకు వాలంటీర్ బి.శిరీష బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా కాట్రేనికోన సిద్ధార్థ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శనివారం క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, కోకో పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లోపాల్గొన్నారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రిన్సిపల్, అధ్యాపకులు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమం లో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.నాగరాజు, ప్రిన్సిపల్ కె.రవి, అధ్యాపకులు ఎ.శ్రీనివాస్, జె.అశోక్, వెంకటకృష్ణ, కె.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేట శతాబ్ది కళాశాల్లో విజేతలతో ప్రిన్సిపల్

భౌతిక శాస్త్రం పరీక్షకు 733 మంది గైర్హాజరు

ప్రజాశక్తి -ముమ్మిడివరం

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో భాగంగా భౌతిక శాస్త్రం పరీక్షకు 733 మంది గైర్హాజరు అయినట్లు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారిని ఎం.కమల కుమారి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 112 కేంద్రాల్లో రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులు 20520 మందికి గాను శనివారం 19787 మంది హాజరయ్యారన్నారు. అలాగే ముమ్మిడివరం మండలంలో రెగ్యులర్ మరియు ప్రయివేటు విద్యార్థులు 733 మందికి 721 మంది హాజరు కాగా 12 మంది గైర్హాజరైనట్లు సంబంధిత విద్యాశాఖాధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 35 కేంద్రాల్లో తనిఖీలు చేపట్టగా డిఇఒ 5 చోట్ల, డివైఇఒ 4 చోట్ల, ఎసి 2 చోట్ల మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ 24 చోట్ల తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అంబాజీపేట మండల పరిధిలో మీడు సెంటర్ల లో పదవ తరగతి పరీక్షలకు 489 హాజరు కావలసి ఉండగా శనివారం భౌతికశాస్త్రం పరీక్షకు 486 మంది హాజరైనారని ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ తెలిపారు. అంబాజీపేట సెంటర్లో 142 హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరు కాగా, తొండవరం సెంటర్లో 158 మంది హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారన్నారు. పుల్లేటికుర్రు సెంటర్ లో 186 మంది హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యాడన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆప్కో వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బి పవన్ మూర్తి అన్నారు. శనివారం కపిలేశ్వరపురం మండలంలోని అంగర చేనేత సహకార సొసైటీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పర్సనల్ ఇన్చార్జి(అంగర) ఎం.రాజు, ఆప్కో టిఎ.శ్రీకాంత్, నల్లూరు నేలటూరు మండపేట సెక్రటరీలు,గుడిమెట్ల శివరామకృష్ణ, వీవర్స్ సభ్యులు, పాల్గొన్నారు

'పి.గన్నవరం' ఉమ్మడి అభ్యర్థిగా 'గిడ్డి'

ప్రజాశక్తి-మామిడికుదురు



గిడ్డి సత్యనారాయణ

వి.గన్నవరం నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణకు ఖరారు చేస్తూ శనివారం సాయంత్రం మంగళగిరి కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల నియమావళి నిబంధనలతో కూడిన పత్రాలను అందజేశారు. పొత్తులో భాగంగా జనసేన కు కేటా యించడంతో నియోజకవర్గ పార్టీ శ్రేణులు మంగళగిరిలో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, మద్దా చంటి, పి.గన్నవరం ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పోలీసు కవాతు

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో పలుగ్రామాల్లో శనివారం పోలీసు కవాతునిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉప్పలగుప్తం రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా శనివారం పోలీసులు కావాతు నిర్వహించారు. స్థానిక ఎస్ఐ కెఎం .జోషి ఆధ్వర్యంలో సి ఐ ఎస్ ఎఫ్ బలగాలు కూనవరం, గోపవరం,వాడపర్రు గ్రామాల్లో కవాతు నిర్వహించారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించుకోవాలని ఎస్ఐ జోషి కోరారు. **మండపేట** మండలంలోని జడ్.మేడపాడు తదితర గ్రామాల్లో ఎస్ఐ చైతన్యకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు శనివారం నిర్వహించారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని మెయిన్ రోడ్డులలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్), స్థానిక పోలీసులతో కలిసి కవాతు జరిపారు. వారు మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



ఉప్పలగుప్తంలో పోలీసు బలగాల కవాతు

ఓటు హక్కుపై అవగాహన

ఓటు హక్కు వినియోగంపై శనివారం జిల్లా పలుచోట్ల అవగాహనా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. పలువురుఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం 2011లో భారత ఎన్నికల సంఘం ద్వారా క్రమబద్ధమైన ఓటర్ విద్య ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమం (స్వీప్) ప్రారంభించబడిందని జిల్లా ఎన్నికల స్వీట్ నోడల్ అధికారి ఏ మధుసూ దన్ రావు పేర్కొన్నారు, స్థానిక మదర్ థెరిసా వృద్ధాశ్రమం నందు శనివారం ఓటర్ల చైతన్య స్వీప్ కార్యక్రమాన్ని వృద్ధుల తో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి ఎ.మధుసూదన్ రావు మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం వరుసగా మంచి ఫలి తాలు సాధిస్తోందని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియ జేసేందుకు, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు స్వీప్ తోడ్పడుతుందన్నారు. ఓటర్ల చైతన్య ప్రచారంలో కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య నిర్మా ణానికి ఓటు హక్కు చాలా విలువైనదని. అన్ని వర్గాల ప్రజలు తమ పవిత్రమైన ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో భీమారావ్, మదర్ తెరిసా వద్ధాశ్రమం డైరెక్టర్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** పట్టణంలోని ప్రకాశం మున్సిపల్ స్కూల్ ఏరియాలో ఓటు హక్కు వినియోగం, ఓటు హక్కుకి ఉన్న విలువ ప్రజలకు తెలిసే విధంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి డివిఎస్.ఎల్లారావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటనే వజ్రాయుధాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 86 సంవత్సరాలు పైబడిన వద్దులు, వికలాంగుల కోసం ప్రభుత్వం హోమ్ ఓటింగ్ ను తీసుకువచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఐదు రోజులు ముందే వారి ఇంటి వద్దనే ఉండి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునన్నారు. అయితే నిబంధనల ప్రకారం వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్ లోనే ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి తహశీల్దార్ సురేష్ కుమార్ మునిసిపల్ కమీషనర్ బి రాము, సిడిపిఒ గజలక్ష్మి, రెవెన్యూ, మునిసిపల్, అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్రేయపురం** ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిక్షక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ ఎం.వెంకటరామయ్య అన్నారు. శనివారం మండలంలోని వాడపల్లి గ్రామంలో సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకుని 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో విలువైందన్నారు. సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా సరైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.. ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోవాలని సూచించారు.



అమలాపురంలోని మదర్ థెరిసా వృద్ధాశ్రమంలో స్వీప్ కార్యక్రమం



ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి గ్రామంలో ఓటు హక్కు పై అవగాహన

వల్లూరులో గడప గడపకూ..

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

వల్లూరు గ్రామంలో వైసిపి నాయకులుతో కలిసి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం శనివారం పాల్గొన్నారు. ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన సిఎం జగన్‌కే ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గడప గడపకూ తిరిగి 58 నెలల గా సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో లబ్ది చేకూరిన వివరాలతో కూడిన కరపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యుడు పి.వీర వెంకట సూర్యనారాయణ అబ్బు, చంద్రు చిట్టి బాబు, తదితరులు, పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి-మండపేట

క్షయ వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత అని వైద్యులు రమ్యశ్రీ అన్నారు. శనివారం మండలంలోని కేశవరం గ్రామంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రెండు వారాల మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా వైద్యుని సంప్రదించాలన్నారు. ప్రస్తుతం మన దేశంలో ప్రతి సంవత్సరం 28 లక్షలు మంది క్షయ వ్యాధికి గురి అవుచున్నారు. ఏటా 13 లక్షలు చనిపోతున్నారు. భారత ప్రభుత్వం దీని నిర్మూలనకై ఈ కార్యక్రమాన్ని ఉదతం చేసిందన్నారు. క్షయ వ్యాధిని అంత మోదిందిద్దాం. అనే నినాదంతో 2025 కల్లా భారత దేశం క్షయ వ్యాది రహిత దేశంగా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆరోగ్య కార్యకర్తలు గృహ దర్శనంలో భాగంగా క్షయ అనగా ఏమిటీ, వాటి లక్షణాలు, ఎలా నివారించే వచ్చు, క్షయ ఎలా వ్యాప్తిస్తుంది, క్షయ వ్యాధికి తీసుకొని జాగ్రత్తలు, గూర్చి తెలియ జేశారు. క్షయ వ్యాధిని అరికట్టుట ప్రతి ఒక్కరి కర్తవ్యం దీనిని అరికట్టేందుకు మనందరం భాగస్వామ్యం అవుదామన్నాయరు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్స్, స్టాఫ్ నర్సులు, ఎంఎల్‌హెచ్ పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.



కేశవరంలో అవగాహనా ర్యాలీ

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రైతులు ఆరు గాళం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతు బరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ముమ్మిడివరం తహశీల్దార్ బి.శ్రీను నాయక్ అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆదేశాల మేరకు శనివారం తహశీల్దార్ కార్యాలయం నందు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు మరియు సిబ్బందితో ధ్యానం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశంలో చర్చించారు. ఈ సమీక్షలో తహశీల్దార్ శ్రీను నాయక్ మాట్లాడుతూ రబీ సీజన్ లో రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించెలా,రైతులకు అందుబాటులో ఉండే విధంగా స్థానిక ఆర్‌బికె ల ద్వారా ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా కనీస మద్దతు ధర అందించే విధంగా పౌర సరారాల సంస్థ చర్యలు చేపట్టిందన్నారు. ధాన్యం సాధారణ రకం క్వింటాకి రూ.2183, ఎ గ్రేడ్ రకం క్వింటాకి రూ..2203 గా నిర్ణయించారని, అదే సాధారణ రకం 75 కేజీల కి రూ.1637, ఎ గ్రేడ్ రకం 75 కేజీలకి రూ.1657గా నిర్ధారించారని వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో విక్రయించే రైతులు తప్పని సరిగా ఇ క్రాప్ నమోదు చేసుకుని ఇకెవైసి కలిగి ఉండాలన్నారు.

ధాన్యం విక్రయించిన 21 రోజులలో రైతుల ఖాతాల్లోనే నేరుగా డబ్బులు జమ చేయబడతాయన్నారు. సదస్సులో వ్యవసాయ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, మండల పౌర సరఫరాల డిప్యూటీ తహశీల్దార్ ఎన్.భారతి, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు మరియు సహకార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



దాతకు చిత్రపటం అందిసున్న ఆలయ సిబ్బంది

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు దాత విరాళం అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకుకు చెందిన కోన రాధాకృష్ణ, లక్ష్మీ దుర్గ దంపతులు కుమారుడు కోనరోషన్ వెంకట శ్రీ కిరణ్ పుట్టినరోజు ప్రతి ఏటా జనవరి4న అన్న దానము జరిపించే నిమిత్తం వారి కుటుంబ సభ్యులు కోన వీర వెంకట మునేశ్వరరావు సత్యవతి రూ.1,00,116 శనివారం విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్, ఇఒ గ్రంధి మాధవి తెలిపారు. అర్చకులు మరియు ఆలయ సిబ్బ ంది దాత దంపతులకు స్వామివారి చిత్ర పటం, లడ్డు ప్రసాదాలు అందజేశారన్నారు.




తయారుచేసిన గోలి సోడాలు, డ్రింక్స్

గోళీ సోడా కంపెనీ ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురంరూరల్

రోళ్ళపాలెం జంక్షన్ బైపాస్ రోడ్డు పక్కన నేదునూరి వేణుగోపాల రెడ్డి ఆధ్వర్యంలో మెలోడియస్ ఫుడ్స్ అండ్ బెవరేజ్స్ గోలి సోడా కంపెనీ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ అధినేత నేదునూరి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం 15 రకాల రుచులలో ప్రారంభించామని అన్నారు. తమ వద్ద 180 రకాల రుచుల వరకు ఉన్నాయని, ఇందులో సుగర్ లెస్ గోలి సోడా, షుగర్ లెస్ డ్రింక్స్ కూడా భవిష్యత్తులో తయారు చేస్తామని అన్నారు. ఈ గోలి సోడా పూర్వం నుంచి వస్తున్న గోలి సోడా కంటే ఆధునిక రుచులతో, షుగర్ లెస్ రుచుల తో అందరికీ ఆరోగ్య పరంగా చల్లగా హాయిగా ఉండేలా తయారు చేస్తామన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా సరసమైన ధరల్లో తక్కువ ధరకే అందిస్తామన్నారు. ప్రస్తుతం ఈస్ట్, వెస్ట్, వైజాగ్, మచిలీపట్నం, రాష్ట్ర వ్యాప్తంగా తక్కువ ధరలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా సరఫరా చేస్తామన్నారు.

కార్టూ'నిజం'



అమరుల ఆశయ సాధనకు కృషి


అమరవీరులు భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు అన్నారు. పలుచోట్ల భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురుల వర్ధంతి కార్యక్రమాలు శనివారం నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

మండపేట భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు త్యాగాలను వధాగా కానీయమని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణ వేణి అన్నారు. శనివారం మండపేట పట్టణంలో భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు చిత్రపటాలకు పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ కార్మికులకు ఉరితాడుల మారిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలన్నారు. రైతాంగ పోరాటానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలన్నారు. అనంతరం అమరుల త్యాగాలను స్మరించుకుందాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట పట్టణ, రాయవరం, మండపేట మండలాల అంగన్వాడీ కార్యకర్తలతో పాటు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. **అమలాపురం** అమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల స్ఫూర్తితో విద్యార్థులు యువకులు దేశంలో సమ సమాజం కొరకు పాటుపడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి 29 వరకు పి డి ఎస్ యు రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపులో భాగంగా పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమలాపురం ఎలీమ్ విద్యాసంస్థల ఆవరణంలో ముగ్గురు అమరవీరులకు ఘన నివాళులు అర్పించి అనంతరం వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో బి.ప్రతాప్, వి రాజేష్, కె రమేష్, ఎస్ వరదరాజు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద శనివారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని జి .దుర్గా ప్రసాద్ ఆధ్వర్యం లో నిర్వహించారు. తొలుత పార్టీ సీనియర్ నాయకులు సఖిలే సూర్యనారాయణ, పాము బాలయ్య తదితరులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో సిఐటియు నాయ కులు నిమ్మ కాయల వెంకటేష్, పార్టీ నాయకులు, దొమ్మేటి వీర రాఘవలు, మాదే శీను బాబు, ఎం.లక్ష్మణరావు, యల మంచిలి బాలరాజు, రాంబాబు, రమ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం మెయిన్ రోడ్డులో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వి. చిట్టిబాబు, పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా నాయకులు బి.సిద్ధు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి వి.భీమశంకరం, రామచంద్రపురంమైనార్టీసంఘంనేతలు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో భగత్‌సింగ్ చిత్రపటంవద్ద సిపిఎం నేతల నివాళి



మండపేటలో జరిగిన కార్యక్రమంలో అమరవీరుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న కె.కృష్ణవేణి తదితరులు

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

బాల్యవివాహాల వాటి వల్ల కలిగే అనర్థాలపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. కె.గంగవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు చంద్రకళ, శారద, మాట్లాడారు. హై స్కూల్ విద్యార్థులకు బాలివివాహాల వల్ల జరిగే నష్టాలు, చిన్న వయసులో వివాహాల వల్ల రక్తహీనత, పలు వ్యాధులపైనా తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసు, ఉపాధ్యాయుల నండూరి భీమరాజు, అంగన్‌వాడీ టీచర్లు, పిల్లలకు బాల్య వివాహాలు, రక్త హీనత, పోషకాహారం తీసుకోవాలని వివరించారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు బాలికలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

పాలటిన్నుల్లో సారా రవాణా

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పాల వ్యాపారం పేరుతో పెద్ద ఎత్తున నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని ప్రత్తిపాడు ఎక్సైజ్ అధికారులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సిఐ చిరంజీవి తెలిపిన వివరాలు ప్రకారం.. ఎన్నికల తనిఖీల్లో భాగంగా ఏలేశ్వరం ఎర్రవరం ఆర్ అండ్ బి రహదారిపై తనిఖీలు నిర్వహిస్తుండగా పాల టిన్నుల్లో వంద లీటర్ల నాటుసారా ప్యాకెట్లను గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారా తయారు చేసిన, అమ్మిన, వేరే ప్రాంతాలకు తరలించిన కఠిన శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ ఎం.ఆశాలత, సిబ్బంది వెంకన్న దొర, కృష్ణార్జున రావు, దొరబాబు రాజు, వీరభద్రరావు, రాంబాబు, సలాం పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఆలమూరు

ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తెలిపిన వివరాలు ఇవి.. అనంతపురం జిల్లా మూది దిబ్బ మండలంలోని వేములవారిపల్లెకు చెందిన ఊదలపల్లి రమేష్ బాబు(45) మండల కేంద్రంలో నివాసం ఉంటున్న సోదరుడు ఊదలపల్లి రామకష్ణ ఇంటికి అప్పుడప్పుడు డబ్బులు కోసం వస్తుంటాడు. అదే విధంగా ఈ నెల 19న సోదరుని వద్దకు డబ్బులు కోసం వచ్చి వెళ్లాడన్నారు. శనివారం ఉదయం జొన్నాడ ఏటు గట్టు రోడ్లో పక్కన ఉన్న మామిడి చెట్టుకి ఉరి వేసుకుని మృతి చెందిన్నట్లుగా గుర్తించామన్నారు. దీనిపై మతుని సోదరుడి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. అయితే మృతునికి తల్లిదండ్రులు లేకపోవడం వలన ఇప్పటివరకు వివాహం కాలేదన్నారు. మద్యానికి బానిసై, చెడు వ్యసనాలకు అలవాటైనట్లు మృతిని సోదరుడు తెలిపాడన్నారు. దీంతో అప్పులు ఎక్కువ కావడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లుగా ప్రాథమిక అంచనా వేసినట్లు ఎస్ఐ తెలిపారు. దీనిపై సమగ్రమైన దర్యాప్తు చేపట్టామన్నారు.

వృద్ధాశ్రమంలో 'విజ్ఞాన్' విద్యార్థుల అన్నదానం

ప్రజాశక్తి -మండపేట

స్థానిక ధర్మగుండం వీధిలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మయూరి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. వృద్ధాశ్రమానికి అవసరమైన గ్రైండర్ అందజేశారు. స్కూలు ప్రిన్సిపల్ కవల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వారికి వారిగా స్వచ్ఛందంగా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ జువ్వల వీర్రాజు, వల్లూరి చంటిబాబు , ఇనుపకొల్ల అబ్బు, వేగుళ్ల కుమారి పాల్గొన్నారు.

భీమన్న స్మారక మానవవనరుల కేంద్రం సందర్శన

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురులో బోయి భీమన్న స్మారక మానవ వనరుల కేంద్రంను శనివారం మాస్టర్జీ సందర్శించారు. భీమన్న విగ్రహానికి పూల మాల వేసినివాళ్లు అర్పించారు బుసిం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశం లో దళిత నాయకులను మాస్టర్జీకి పరిచయం చేశారు సినీ గేయ రచయితగా ప్రఖ్యాతి నొందినప్పటికి చాలా సామాన్యంగా జీవన కొనసాగించటం గొప్ప విషయమని కవి పొలమూరి విక్రమ్ అన్నారు స్థానిక సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, దళిత పెద్దలు మాస్టర్జీ ని శాలువాతో సత్కరించారు. తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు, అప్పన్న రామకృష్ణ పాల్గొన్నారు.

వైసిపి నేతకు మంత్రి విశ్వరూప్ పరామర్శ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పెదగాడవిల్లికి చెందిన వైసిపి నాయకుడు గుద్దటి రామలింగేశ్వరరావు సతీమణి మంగతాయారు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబ సభ్యులను శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించారు. మంగతాయారు చిత్రపటానికి మంత్రి విశ్వరూప్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.

వర్క్‌షాప్‌కు హాజరైన ఎంఎల్ఎ

ప్రజాశక్తి-మండపేట

టిడిపి, జనసేన, బిజెపిల వర్క్‌షాప్ కు శనివారం విజయవాడలో జరిగింది. ఈ వర్క్ షాప్ లో నారా లోకేష్, నాదెండ్ల మనోహర్‌లను మండపేట నియోజకవర్గ ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు కలిశారు. వచ్చే ఎన్నికలలో కూటమి విజయం ఖాయమన్నారు.

రాంబాబు కుటుంబానికి పరామర్శ

మండపేట: పితృ వియోగంతో భాదపడుతున్న కొమ్ము రాంబాబు కుటుంబాన్ని మండపేట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు శనివారం పరామర్శించారు.రాంబాబు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంఎల్ఎ వెంట పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, చుండ్రు శ్రీ వర ప్రకాష్, చాపల వీరబాబు, గడి రాంబాబు, తదితర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు శాఖా గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి ఎం.శేఖర్ బాబు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో గల వివిధ రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. చాగల్లు శాఖా గ్రంథాలయం పరిధిలో నెలటూరు పుస్తక పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేశారు విద్యార్థులతో మాట్లాడి వారికి పుస్తక పఠనం వల్ల కలిగే లాభాలను గురించి వివరించారు.

పేదలకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి-చాగల్లు

ఆకలితో ఉన్న నిరుపేదలు, ఆపదలో ఉన్న నిర్భాగ్యులను ఆదుకోవడమే మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం అని ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు అన్నారు. సేవా కార్యక్రమల్లో భాగంగా శనివారం చాగల్లు మండలం, చంద్రవరం గ్రామంలో సుమారు 15 నిరుపేద కుటుంబాలకు 15 కేజీల చొప్పున నాణ్యమైన బియ్యం ఉచితంగా గ్రామ నాయకులు అయిన మడిపాటి శ్రీనివాసు రావు (శ్రీరామ్మూర్తి), మడిపాటి కోదండరావు, మద్దిపాటి శ్రీనివాస్ రావు, బండి అశోక్, బండి సత్యనారాయణ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికల నగరాతో అటెన్షన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

2024 సార్వత్రిక ఎన్నికలకు నగరా మోగడంతో రాజకీయ పార్టీలతో పాటు అధికార యంత్రాంగంలోనూ అటెన్షన్ మొదలైంది. కొంతకాలంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఓటర్ల నమోదు, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, అధికారుల బదిలీలు, ఇవిఎంల భద్రత తదితర ప్రక్రియలను అధికార యంత్రాంగం చకచకా పూర్తి చేసిన విషయం విదితమే. మరో వైపు రాజకీయ పార్టీలు సైతం చక చకా సిద్ధం అయిపోయాయి. అధికార, విపక్ష పార్టీలు నియోజక వర్గాలవారీగా ఆర్థిక, సామాజిక సమీకరణలతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను దాదాపు పూర్తి చేశాయి. అధికార వైసిపి అసెంబ్లీ, ఎంపి స్థానాలకూ అభ్యర్థులను ప్రకటించగా, టిడిపి, జనసేన, బిజెపి కూటమి కొన్ని స్థానాల్లో ప్రకటించాల్సి ఉంది. తాజాగా ఎన్నికల షెడ్యూల్ జారీతో మరో అడుగు ముందుకు పడింది. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ప్రచార అనుమతులకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఖర్చులు చూపించేందుకు కసరత్తును ముమ్మరం చేశాయి. 2 నెలల కాల వ్యవధి నేపథ్యంలో ఈ కసరత్తు కత్తిమీద సాములా మారిందనే అభిప్రాయం అభ్యర్థులలో వ్యక్తమవుతోంది. అయితే ఏ మేరకు నిబంధనలకు లోబడేందుకు అప్రమత్తమవుతారో వేచి చూడాల్సి ఉంది. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఇప్పటికే ఎన్నికల కమిషన్ స్పష్టం చేయటంతో అభ్యర్థుల్లో ఆందోళన



వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ప్రచార జోరుకు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి. అభ్యర్థులు ఆచితూచి అడుగులు వేయడం ప్రారంభించారు. మరోవైపు ఇబ్బడి ముబ్బడిగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లపై అధికార యంత్రాంగం కొరఢా ఝుళిపించింది.

తొలి వేటు వాలంటీర్లపైనే

రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా వాలంటీర్లు సమిధలయ్యారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైన విషయం విదితమే. ఎన్నికల విధులకు ఉపయోగించరాదని ఇప్పటికే పలుమార్లు ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసిన విషయం విదితమే. అయినప్పటికీ అధికార పార్టీ కోసం ఇంటింటి ప్రచారానికి తెరలేపారని టిడిపి నాయకులు విమర్శించడంతో ఉన్నతాధికారులు దృష్టి సారించారు. పరిశీలనతో రుజువు కావటంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వాలంటీర్లను విధుల నుంచి తొలగించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసింది. గడిచిన నాలుగేళ్లలో కేవలం రూ.5 వేల వేతనం చెల్లించి ప్రభుత్వం విధులు అప్పగదించింది. తాజాగా తొలగింపుల నేపథ్యంలో ఉపాధికి గండి పడింది. దీంతో వాలంటీర్లలో ఆందోళన వ్యక్తమవుతోంది.

టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థుల ప్రకటన

టిడిపి, జనసేన, బిజెపి కూటమిలో ఎంపి అభ్యర్థుల సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెరపడింది. ఈ వారంలో విడుదల చేసిన మూడో జాబితాలో అమలాపురం, కాకినాడ ఎంపి స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. రాజమహేంద్రవరం పార్లమెంటు స్థానానికి అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. ఈ స్థానం బిజెపి కోరుతున్న నేపథ్యంలో దాదాపుగా అభ్యర్థి ఖరారైనట్లు తెలుస్తోంది. త్వరలోనే ప్రకటిస్తారనే ప్రచారం ఊపందుకుంది. రాజమహేంద్రవరం ఎంపీ స్థానం మినహా మిగిలిన రెండు స్థానాల్లో యువతకు అవకాశం లభించింది. అమలాపురం ఎంపీ స్థానంలో మాజీ స్పీకర్ ఎం.బాలయోగి తనయుడు ఎం.హరీష్‌ను బరిలో నింపగా, కాకినాడ బరిలో టీ టైమ్ అధినేత తంగెళ్ల ఉదయ్ కుమార్ తలపడనున్నారు. ఈ స్థానంలో అధికార పార్టీ అభ్యర్థిగా చలమలశెట్టి సునిల్‌తో పోటీ పడనున్నారు. అమలాపురం ఎంపి బరిలో అధికార పార్టీ రాపాక వరప్రసాద్‌ను బరిలో నిలిపింది. ఇరు పార్టీలలో అభ్యర్థుల ఆర్థిక, సామాజిక సమీకరణలు ఎలా ఉన్నా ఓటర్లను ఏ మేరకు ఆకట్టుకుంటారో వేచి చూడాల్సి ఉంది.



సాధించిన పతకాలు, ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

దేశవ్యాప్తంగా నిర్వహించిన 2023-2024 విద్యా సంవత్సరం యూనిఫైడ్ కౌన్సిల్ సంస్థ వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ టాలెంట్ సర్చ్ ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీప పరీక్షలో 16 మంది విద్యార్థులు బంగారు పతకాలతో పాటు 180 మంది ప్రశంసా పత్రాలు సాధించారని స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్కూల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ మొత్తం 200 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో 16 మంది రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలను సాధించారన్నారు. 6వ తరగతి నుంచి తమ విద్యార్థులకు ఇస్తున్న ఐ ఐ టి ఫౌండేషన్ ప్రోగ్రాం నేపథ్యంలోనే విద్యార్థులు ముందంజలో ఉన్నారని రీజనల్ ఇంఛార్జి నరేష్ అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, శిక్షణఇచ్చిన ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ అరుణ్ కుమార్, సీ ఇంఛార్జి సతీష్ పాల్గొన్నారు.

జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొలగించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొలగించాలని మైనార్టీ బిసి సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు శనివారం డిమాండ్ చేశారు. ద్రాక్షారామ మసీద్ సెంటర్ లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు విగ్రహాలకు ముసుగు వేయడం వారిని



ద్రాక్షారామలో పూలే దంపతుల విగ్రహాలకు వేసిన ముసుగులు

అవమానించడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ప్రకారం కేవలం రాజకీయ నాయకులు విగ్రహాలుకు మాత్రమే ముసుగులు వేయడం అనేది ఎన్నికల నియమావళికి సంబంధించినది అన్నారు. కానీ జాతీయ నాయకులు విగ్రహాలకు ముసుగు వేయడం అనేది ఆ మహనీయులను అవమానించడమేనని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. జాతీయ ఉద్యమ నాయకులు ఏ పార్టీకి చెందినవారు కాదని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ఎన్నికలు కమీషన్ సంబంధించిన జిల్లా కలెక్టర్, ఆర్డీఓ తదితర అధికారులు స్పందించి తక్షణం మహాత్మా జ్యోతిరావు దంపతులు విగ్రహాలకు వేసిన ముసుగులు తొలగించాలని డిమాండ్ చేశారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-మండపేట

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని మున్సిపల్ కమిషనర్ బి.రాము అన్నారు. శనివారం ఉదయం స్థానిక బురుగుంట చెర్వు చుట్టూ ఉన్న వైఎస్ఆర్, ఎన్టిఆర్ పార్కులను డిఎ శ్రీనివాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ లావణ్యతో కలిసి పరిశీలించారు. సందర్భంగా పార్కు పరిసరాలు, చెరువు రేవులు అపరిశుభ్రంగా ఉండడానికి గమనించిన ఆయన అక్కడ పనిచేసే సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. ఎప్పటికప్పుడు పార్కు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందితో కలిసి ఆయన చెత్తను తొలగించారు. పార్కులలో మొక్కల నుంచి వచ్చిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయాలన్నారు. రెండింటినీ కలిపి వేయకూడదని పనిచేసే సిబ్బందికి సూచించారు.

మందపల్లికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-కొత్తపేట

శని త్రయోదశి సందర్భంగా స్వామివారి ఆలయానికి తైలాభిషేకములు, ప్రత్యేక నిర్వహించేందుకు రెండు రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో యాత్రికులు పోటెత్తారు. యాత్రికులకు విశాఖపట్నం వాడపల్లి శేషేంద్ర భాను ప్రకాష 2వేల మజ్జిగ ప్యాకెట్లను, 50కేజీల దద్దోజనం ప్రసాదంతయారు చేసి సేవా వాలంటీర్స్ ద్వారా వితరణ చేశారు. శని త్రయోదశి సందర్భంగా తైలాభిషేకములు ద్వారా రూ.12,44,69, మనియార్డర్లు ద్వారా రూ.500, అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 33,955 మొత్తం వెరసి రూ.12,79,153 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె. విజయ లక్ష్మి, తెలిపారు.



ఆలయంలో కిక్కిరిసిన యాత్రికులు

గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అవసరం

ప్రజాశక్తి - జగ్గంపేట

గర్భిణులు, బాలింతలు పోషక విలువల ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ తెలిపారు. శనివారం పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమం ముగింపు సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల బరువు, ఎత్తు చూసి వెల్ బేబీ షో కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య వంతమైన పిల్లలకు బహుమతి ప్రదానం చేశారు. కిషోరి బాలికలకు బాల్య వివాహాల వలన జరిగే అనర్ధాలను, అక్రమ రవాణా గురించి, కిశో ర బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేసి, తక్కువ ఖర్చుతో పోషక విలువలు గల ఆహారాన్ని ఏవిధంగా తీసుకోవాలి అనే దానిపై వివరించారు. ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం కూడా గర్భవతులు, బాలింతలు తీసుకోవాలని, నిర్ణీత సమయంలో ఆహారం తీసుకోవాలని, వెయ్యి రోజుల ప్రాముఖ్యత ను వివరించారు.

సుపోషిత భారత దేశం దిశ గా పోషకాహార ప్రాముఖ్యత ను తెలియజేస్తూ తల్లులచే ప్రతిజ్ఞ చేయించి పోషకాహార తరగతులు నిర్వహించారు. పోషణ పక్వాడ ను ప్రజలకు అవగాహన చేస్తూ భారీ గా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సునీత, అమ్మాజీ, బేగం, బూసమ్మ, పార్వతి ,అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

శెట్టిబలిజల ఆధ్వర్యంలో వెంకటరెడ్డి జయంతి

ప్రజాశకి-కొత్తపేట

శెట్టిబలిజ జాతిపిత, విద్యావేత్త దొమ్మేటి వెంకట రెడ్డి గారి 171వ జయంతి సందర్భంగా శనివారం మండల యువ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిసర ప్రాంతాల్లో వికలాంగులకు మరియు వృద్ధులకు బిర్యానీ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ నేటి యువత మహనీయులైన మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్. అంబేద్కర్, దొమ్మేటి వెంకట రెడ్డి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. యువ శెట్టి బలిజ సంఘం స్థాపించిన తరువాత అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో బి. ప్రసాద్, శీలం కొండబాబు, ముషిని వెంకట రమణ, కముజు తాతాజీ, కడలి భీమా, దంగేటి సాయి, తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** అప్పనపల్లి మొలేటి రామ స్వామి విగ్రహం వద్ద శనివారం శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి171వ జయంతి శనివారం ఘనంగా



బిర్యానీ ప్యాకెట్లు అందజేస్తున్న శెట్టిబలిజ సంఘం

నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టిబలిజ సోదరులు మాట్లాడుతూ యువత మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ముందు కెళ్లాలని అన్నారు. ఈ సందర్భముగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. రామచంద్రపురంలో జరిగిన దొమ్మేటి విగ్రహావిష్కరణకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గుబ్బల సత్య సిం హాద్రి, పాటి గోవిందరావు, పాటి వెంకట్రావు, కాండ్రేగుల శ్రీనివాస్, దంగేటి నాగేశ్వర రావు, మొల్లేటి రాంబాబు, మొల్లేటి సురేష్, వాసంశెట్టి రవి, చప్పిడి వెంకటెశ్వర రావు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - గండేపల్లి

రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని సిఐ లక్ష్మణరావు సూచించారు. శనివారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో నవుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి ఘర్షణలకు పాల్పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ఎలక్షన్ సమయంలో నమోదు కాబడిన కేసులు వారి భవిష్యత్తుపై మరింత ప్రభావం చూపుతాయని గుర్తుంచుకోవాలని సూచించారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

సింగరంపాలెంలో మందకొండ మా లక్ష్మి అమ్మ 24వ జాతర మహోత్సవాల సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మెమోరియల్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు శనివారం ప్రారంభం అయ్యాయి. ఈ నెల 24వ తేదీ వరకూ ఫ్లెడ్ లైట్స్ వెలుతురులో జరుగే వాలీబాల్ పోటీలను కామినేని జయశ్రీ, జోగి, రాధిక, కోర్పు దుర్గా ప్రసాద్, జాస్తి వసంత్ ప్రారంభించారు. ఈ పోటీలకు 24 టీములు పాల్గొనగా నాకౌట్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో పిడి ఎస్.నాగరాజు, శ్రీనివాస్, ఆనంద్,ప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-గోకవరం

భూపతిపాలెం ఎపి గురుకుల పాఠశాలలో 5వ తరగతి 80 సీట్లకు గాను, 6వ, 7వ, 8వ తరగతి మిగిలిన ఖాళీలకు తగిన ఆర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని భూపతిపాలెం ప్రిన్సిపల్ బి.రవి కోరారు. వాటి తోపాటు రాష్ట్రంలోని 7 జూనియర్ కళాశాలలు, నాగార్జునసాగర్ డిగ్రీ కళాశాలకు కూడా దరఖాస్తులు చేసుకోవలని సూచించారు. ఆన్‌లైన్‌లో ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రియల్ 25వ తేదీన జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరంలో పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపల్ బి.రవి తెలిపారు. 5వ తరగతి ప్రవేశం కోసం 4వ తరగతి, 6వ తరగతి ప్రవేశం కోసం 5వ తరగతి, 7వ తరగతి ప్రవేశం కోసం 6వ తరగతి, 8వ తరగతి కోసం 7వ తరగతి చదువుతూ ఉండాలని చెప్పారు.

'సి-విజిల్'లో వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల నియమావళి ఉల్లంఘ నలకు సంబంధించి సి-విజిల్ యాప్లో వచ్చే ఫిర్యాదులపై తక్షణం చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా శనివారం ఒక ప్రకటనలో ఆదేశించారు. పౌరులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఏవైనా సంఘటనలు గుర్తించి సి-విజిల్ యాప్లో ఫిర్యాదులను నమోదు చేయవచ్చని తెలిపారు. సి విజిల్ యాప్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై సాక్ష్యాలతో సహా పొందుపర్చవ చ్చుని. ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డ్ చేసి యాప్లో అప్ లోడ్ చేయాలన్నారు. దీనిపై విచారణ చేపట్టి 100 నిమిషాల్లో సదరు ఫిర్యాదుపై కచ్చితమైన చర్యలు తీసుకుం టారన్నారు. పార్టీలకు అతీతంగా ఎవరు ఉల్లంఘటనకు పాల్పడిన ఫిర్యాదు చేయవచ్చునన్నారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్ డౌన్ లోడ్ చేసుకొని మీ ఫోను నంబరు ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, డబ్బు పంపకాలు, ఉచితాలు, బహు మతుల అందజేత, రెచ్చగొట్టే ప్రకటనలు, మద్యం, మత్తు పదార్థాల పంపిణీ, ఓటర్లను ప్రభా వితం చేయడం, ఎన్నికల రోజు ఓటర్లను వాహనాల్లో తరలించడం ఇలా ఉల్లంఘనలను ఫొటో లేదా వీడియో లేదా ఆడియో క్లిప్ అప్లోడ్ చేయాలన్నారు. యాప్ తెరవగానే ఫొటో, వీడియో, ఆడియో అనే మూడు ఆప్షన్లు ఉంటాయని. సదరు ఉల్లంఘనలను క్లుప్తంగా వివరిం చాలన్నారు. యాప్లో వివరాలు పొందుపర్చగానే జిల్లా ఎన్నికల అధికారి 5 నిమిషాల్లో దానిని ఫీల్డ్ యూనిట్కు పంపిస్తారని. వారు 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరు కొని. విచారించి వివరాలు సేకరించి అనంతరం ఎన్నికల అధికారికి నివేదిస్తా రన్నారు. మీరు చేసిన ఫిర్యాదు స్టేటస్ కూడా తెలుసుకునే వెసులుబాటు ఉందన్నారు. సి-విజిల్ యాప్లో వచ్చిన ఫిర్యాదులపై పర్యవేక్షణ ఉంటుందని, వాటి పరిష్కారంలో నిబద్ధతతో పనిచేయా లని స్పష్టం చేశారు. కంట్రోల్ కేంద్రాలు నిరంతరం పనిచేయాలని, రాత్రి సమయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ఫిర్యాదు అందిన వెంటనే తనిఖీ బృందాలు పరిష్కారానికై తగు చర్యలు చేపడతాయన్నారు పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా హెల్ప్ డెస్క్ ఏర్పా టు చేశామన్నారు. కోడ్ ఉల్లంఘనపై దృష్టి పెట్టి కేసులు నమోదు చేయాలని సూచించారు. నిర్లిప్తతను విడనాడాలని, ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికా రులు, సిబ్బందిపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. నిబంధనలను అమలు చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు పరస్పరం సమన్వయంతో మరింత క్రియాశీలంగా వ్యవహరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో కోడ్ ఉల్లంఘన ఘటనలకు స్థానిక అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల బృందాలు సంబంధిత రిటర్నింగ్ అధికారి కిందనే పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి జీతం, వేతనం, లేదా గౌరవ భతి తీసుకొనే ప్రతి ఒక్కరికీ నియమావళి వర్తిస్తుం దని స్పష్టం చేశారు. వారంతా రాజకీ య పార్టీ ప్రచారాల్లో పాల్గొనకూడద న్నారు.

యానాం వార్తలు

ఘనంగా మీసాల వెంకన్న రథోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం వెంకటేశ్వరస్వామి రథోత్సవం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. స్థానిక చిన్నా సెంటర్‌లో రథం వద్ద ఆలయ అర్చకులు, వేదపండితులు ఆధ్వర్యంలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు తదితరులు పూజలు చేశారు. అనంతరం రథోత్సవం భక్తుల కోలాహలం మధ్య ప్రారంభమైంది. యానాం వెంకన్న రథాన్ని భక్తులు భారీ తాళ్ల సహాయంతో లాగారు. స్థానిక చిన్నా సెంటర్ నుంచి పిల్లారాయవీధి మీదుగా బస్ కాంప్లెక్స్ వరకు రథయాత్ర భక్తుల మధ్య కన్నులపండువగా సాగింది. దారి పొడవునా భక్తులు షాపులు, డాబాల పైకి ఎక్కి రథయాత్రను భక్తులు ఆద్యంతం తిలకించారు. రథంను రాత్రి బస్ కాంప్లెక్స్‌లో నిలుపుదల చేయగా వందలాది మంది భక్తులు రథంపై కొలువైన స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం నుంచి ఉదయం వరకు భారీ తీర్థం జరిగింది. యానాం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. యానాం పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఆదివారం చక్రతీర్థం నిర్వహించనున్నారు.



రథోత్సవంలో పాల్గొన్న యాత్రికులు

చెక్ పోస్ట్ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి - యానాం

యానాం సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మజ్జిగను పంపిణీ చేశారు. యానాం రీజన్సీ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యానాం రీజియన్ కో-ఆర్డినేటర్ చింతపల్లి కృష్ణసుధాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.వీరకుమార్ పాల్గొన్నారు.

ఎంఎల్ఎ పొన్నాడకు నిరసన సెగ

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని చొల్లంగి గ్రామానికి వచ్చిన ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్‌కు నిరసన సెగ తగిలింది. చొల్లంగి సాల్ట్ భూములు స్థానికులకే ఇవ్వాలని 46 రోజులుగా దీక్షలు చేసిన ఒక్కరోజు కూడా దీక్ష శిబిరానికి రాలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని వచ్చావని స్థాని కులు ఎంఎల్ఎను నిలదీశారు. సమస్యను పరిష్కరి స్తానని హామీ ఇచ్చినా నిరసన దీక్షలు చేయడం దేనికని ఎంఎల్ఎ స్థానికులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కట్ట త్రిమూర్తులు, గర్రె లక్ష్మీనారాయణ స్థానిక సర్పంచ్, వైసిపి నాయకులు పట్టించుకోకపోవడంతోనే దీక్షలు చేయాల్సి వచ్చిందన్నారు. ఈ సమస్య జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోయారు.